# తోడూ నీడా

దీపావళి కథల పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కథ



బెండపూడి రమేష్‌బాబు

అది వినుకొండ రైల్వేస్టేషన్.

రాత్రి పదిగంటల సమయం. చలిగాలి రివ్వున వీస్తోంది. సాతులూరు దగ్గర గూడ్స్ పట్టాలు తప్పడంతో రెండ్రోజులుగా ఆ రూట్లో రైళ్ల రాకపోకల్లేవు.

కొద్దిమంది బిచ్చగాళ్లు తప్ప ప్లాట్‌ఫారం దాదాపు నిర్మానుష్యంగా ఉంది.

చలికి తట్టుకోలేని కొందరు బిచ్చగాళ్లు చాలీ చాలని పైపంచల్లో ముడుచుకొని పడుకున్నారు. నిద్రరాని యింకొందరు ప్లాట్‌ఫారం చివర్న చేరి గంజాయి దమ్ము గుండెల్నిండా పీల్చి ఆనందిస్తున్నారు.

పేరిగాడు సీతాల్తో చతురాడుతుంటే, తనని దగ్గరకు రానీయనందుకు గంజాయి బ్యాచ్ వైపు నిష్ఠూరంగా చూస్తున్నాడు కుష్టురోగి కృపారావు.

యిదంతా పట్టని కోటిగాడు మాత్రం ప్లాట్ ఫారం మెట్లపై కూచొని టీ బంక్

రంగడితో బాతాఖానీ కొడుతున్న కోటమ్మ వైపు గుర్రుగా చూస్తున్నాడు.

వాడి చూపుకే కనుక శివుని కంటికున్న శక్తేగాని వుంటే ఆ కోటమ్మ యీపాటికి కాలి, బూడిదైపొయ్యేదే.

"యీ గుడ్డిముండ సత్తేగానీ పీడాపోదు" అనుకొన్నాడు కసిగా. కోటమ్మది ఏవూరో, ఎక్కడ పుట్టిందో, ఆమె తల్లిదండ్రులెవరో ఎవరికీ తెలీదు. పుట్టుగుడ్డి కావడంతో కన్నవాళ్లే ఆమెను ఆ స్టేషన్లో వొదిలేసి వెళ్లిపోయారని జనం అనుకునేవారు. చిన్నప్పట్నించీ అదే స్టేషన్లో అడుక్కొంటూ తన జీవన ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. జీవిత చరమాంకంలో వుందామె.


ఆమెకు తిండీతిప్పలూ చూడటం, చీకటి పడేవేళకి ముష్టివాళ్ల కాలనీగా పేరుపొందిన తడికల పాకలోకి చేరవేయటానికో మనిషి అవసరమయ్యాడు.

కాలే కడుపుకి పట్టెడన్నం పెట్టేదెవరా అని ఆలోచిస్తున్న టైంలో కోటిగాడికి అదృష్టదేవతలా తారసపడింది కోటమ్మ. ఓ యాక్సిడెంట్లో కాలు కూడా పోవడంతో వేరే గత్యంతరంలేక యీమె పంచన చేరాడు.

వాడు తనకి చేసే సేవకి ప్రతిఫలంగా ఆమె కొచ్చే డబ్బుల్లో వాడిక్కొంత యిచ్చేది. ఆ డబ్బుతో కోటిగాడు తిండికి ఎక్కడా వెతుక్కొనే పని లేకుండా సరిపోయేది.

ఆ ముసల్ది యింకా టీ బంక్ వాడితోనే మాట్లాడుతోంది. చేతిలో వున్న సెకండ్ హ్యాండ్ బీడీ తీసి అంటించి, గట్టిగా ఓ దమ్ములాగాడు.

వాడి ఆలోచనలు మళ్లీ ఆమె చుట్టూ తిరగ సాగాయి. ఆ టీ బంక్ వాడితో దీనికేం పని? ప్రతిరోజూ కనీసం ఓ అరగంటైనా గుసగుసలా



## రచయిత పరిచయం

శ్రీ బెండపూడి రమేష్‌బాబు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్‌లో పనిచేస్తున్నారు. 60కి పైగా కథలు వివిధ పత్రికలలో ప్రచురించబడ్డాయి. తాను రచయితగా ఎదగడానికి తన శ్రీమతి జయలక్ష్మి ప్రోత్సాహమే కారణం అంటున్నారు.

డందే నిద్రోదు. వాళ్లిద్దరి మధ్యా అంత రగస్యాలేందో అర్థంకావడంలేదు. యిది గత పదేళ్లుగా తను సూత్తున్న తంతే. ఎంతో కొంత డబ్బు ఆ టీకొట్టోడికిస్తుందని అనుమానం. అనుమానమే కాదు... ఒకట్రెండ్‌సార్లు కళ్లారా తను చూసాడు. అందుకే ఆ ముసల్దంటే ఆ బంక్‌వాడికంత ప్రేమ. దానికి టీ, టిఫెన్లూ వూరక యిత్తాడు నాయాలు. తేరగా వస్తున్న సొమ్ము తెలివిగా కాజెయ్యాలని వాడి ప్లాను. పగలంతా రైల్లో అడుక్కొనేటప్పుడూ, చీకటి పడ్డాక క్షేమంగా పాకలోకి చేర్చేదీ తను, సొమ్ము మాత్రం ఆ నా కొడిక్కీ... అనుకొన్నాడు కసిగా.

బీడి నిప్పు చురుక్కున కాలడంతో 'ధూ... దీనెమ్మా...' అనుకొంటూ దాన్ని విసురుగా నేలపై కొట్టి, ముసల్దాని కోసం చూసాడు.

ముసల్ది మీటింగ్ ముగించి కర్రసాయంతో తడుముకొంటూ నడిచి వస్తోంది. "ఓరే... కోటిగా... ఏడ సచ్చినావురా"? అంది కేకలేస్తూ. మెట్లపై నుంచి లేచొస్తూ "ఏంటే... గుడ్డిముండా సెప్పు ఆడితో ఆ యకసెక్కా లేందే... ఆడితో మాటాడతా వుంటే టైం గానీ తెల్దేంటే..." అన్నా

డు కడుపులో కోపం కక్కుతూ.

'ఓరే కుంటి సచ్చినోడా... మతిగానీ పోనా దేంటి? పిచ్చివాగుడు వాగుతున్నావ్' అంది.

"పొద్దెంతయ్యిందో తెల్సా? అయినా నీక టేం తెలిసిద్దిలే గుడ్డిదానివి. రేపు కాచీగూడకి లేత్తావా? లేవ్వా? అని అడుగుతూనే... అయినా ఆడితో మాటలేందే?" అన్నాడు.

"నీకు సెప్పాలేంట్రా... కుంటోడివి కుంటో డిలా పడుండు".

"నాకేం సెప్పద్దులేవే... రేపాదు నిన్ను నిలు వునా ముంచేత్తాడు సూడు... అప్పుడు సెబుదు వుగాని ఏడుత్తా" అన్నాడు.

"ఏంట్రోయ్... మాటల్లో ఎటకారం అగుపి స్తా వుంది."

"నిజం సెప్పే... ఆడికి డబ్బు లిత్తన్నావా? నేదా?"

"నేనేంటి జేత్తన్నానో... నీకు సెప్పాలేంది రా... అయినా నా మీద నీ బోడి పెత్తనమేం ట్రా" అంది.

ఆ మాటలకు కోటిగాడు నొచ్చుకున్నాడు.

"నిజమేలేవే గుడ్డీ... నివ్వెవరో... నానెవ రో... కాలే కడుపు కింత గంజి నాక్కావాలి... నీకో ఆసరా... కావాలి... నువ్వు చెప్పింది నిజమేనే" అంటూ ప్లాట్‌ఫారం వైపు సాగాడు.

"సచ్చినోడు... అలిగిసచ్చినట్టున్నాడు" అను కొంటూ తన గూటి వైపు సాగిపోయింది కోట మ్మ.

* * *

ఓ రోజు...

రాత్రి పదకొండు గంటలయ్యింది.

యశ్వంత్‌పూర్ ప్యాసింజర్ వెళ్ళిపోయింది.

ఎక్కడో అన్నదాన కార్యక్రమం వుందని బిచ్చగాళ్లంతా వెళ్లారు. కోటమ్మకి ఒంట్లో బాగా లేకపోవడంతో ఆ రోజు ఎక్కడికీ కదల్లేదు. తన గుడిసెలోన నిద్దరోతోంది.

ఎట్లా వుందని కూడా ఆ ముసల్దాన్ని పరా మర్శించలేదు కోటిగాడు. యీ మధ్య ఎడమొ హం పెడమొహంగా వుంటున్నాడు.

"ఏందిరా కోటిగా... యీ ముసలి ముండ పై అలిగావ్" అని కోటమ్మ అడిగినా బదులు చెప్పేవాడు కాదు.

అర్థరాత్రి పూట సన్నగా చినుకులు ప్రారం భమయ్యాయి. కొద్దిసేపటికి ఆకాశానికి చిల్లుప డిందా అన్నట్లు కుండపోతగా వర్షం కురవసా గింది.

ఆకాశంలో ఉరుముల శబ్దానికి కోటమ్మకి మెలకువ వచ్చింది.

రివ్వున వీస్తున్న వానగాలి ఎముకల్ని కొరి కేస్తోంది. కోటమ్మకు భయమేసింది. "ఓరే! కోటిగా..." అంటూ కేకేసింది.

ఆ కేక వురుముల్లో కలిసిపోయింది. ఎక్కడో పిడుగు పడిన శబ్దం.

కోటిగాడికి మెలకువ వచ్చింది. ముసల్ది గుర్తుకొచ్చింది. అయినా వాడికి పోబుద్ధికాలేదు. చావనీ దొంగముండ... ఛస్తే పీడా పోద్ది. బతికి ఆ బంకోడ్ని బాగు సెయ్యటమే... అనుకొన్నా డు.

యీదురు గాలికి పాక పైకప్పు ఎగిరిపో యింది. నింగీ నేలా ఏకమై పోతున్నట్టే కుండపో తగా వాన కురుస్తోంది.

ముసల్ది ముద్దముద్దగా తడిసిపోయింది. భ

యంతో బిగుసుకుపోతోంది. కర్ర కోసం తడుముకొంది. అది నీళ్లల్లో కొట్టుకుపోయిన సంగతి ఆమెకేం తెలుసు? కుండపోతగా కురుస్తున్న వాన వల్ల దార్లన్నీ నీటితో నిండిపోవడంతో ఆ ముసల్దానికి దారెటో అర్థంకావటంలేదు.

అలాగే నిలబడి పోయింది వానకి తడుస్తూ... భయంతో ఏడుస్తూ... చలికి వొణికిపోతూ...

* * *

భళ్లున తెల్లారింది.

ఎవరో వచ్చి కోటిగాడిని తట్టిలేపుతు 'ఓరే... కుంటాడా... ముసల్ది సచ్చిపోనాదిరా' అన్నాడు.

పులిక్కిపడి లేచాడు కోటిగాడు.

కోటిగాడికి మొదటిసారిగా బ్రతుకుభయం కలిగింది. యిక తనకి అన్నం ఎవరెడతారు అని. ముసల్ది వుండే పాక వైపు కుంటుకొంటు




కె. ఆంజనేయకుమార్ రచించిన 'మీకు దగ్గర్లోనే...' కవితా సంపుటికి 2009 సంవత్సరపు విశిష్ట కవితా పురస్కారం మరియు 2,116/- రూపాయల నగదు బహుమతిని కాకినాడ సూర్యకళామందిరంలో జరిగిన 'సాహితీ వైభవం' కార్యక్రమంలో అందజేస్తున్న అభ్యుదయ ఫౌండేషన్ ఛైర్మన్ బద్దం మాధవరావు. చిత్రంలో (కుడి నుంచి) డా॥ మేడిపల్లి రవికుమార్, ప్రముఖ కవి డా॥ అద్దేపల్లి రామమోహనరావు, జి. సుబ్బారావు, భగ్వాన్, రమ్యసాహితి వ్యవస్థాపకులు ఎమ్.వి.వి. సత్యనారాయణ.

గబగబా వెళ్లాడు.

నీటిలో బోర్లాపడి వుంది ముసల్దాని శవం.

అప్రయత్నంగా రెండు కన్నీటి బొట్లు రాలి వాన నీటిలో కలిసిపోయాయి.

అప్పటికే రిక్షా పుల్లయ్య, రైల్లో చెత్త వూడ్చే బిక్షాలు, బఠాణీలమ్ముకునే రత్తాలూ వచ్చారు.

క్షణక్షణానికీ బిక్షగాళ్లు వచ్చి చేరటంతో గుంపు పెద్దదవుతోంది. కొందరు బాధతో కన్నీరు కారుస్తూంటే - యింకొందరు ఆమెతో తమకు గల అనుబంధం గురించి నెమరువేసుకోసాగారు.

"జరగాల్సింది చూడరా కుంటాడా!" అన్నాడు ముష్టి సంఘం నాయకుడు మార్తెయ్య. కోటిగాడు నిస్సహాయంగా చూసాడు. ఆ చావులో తన చాతకానితనం వుంది.

"ఓరే... కోటిగా... నువ్వేం దిగులు పడమాకురా... ముసల్దాని శవాన్ని నా రిచ్చాలో వల్లకాటికి తీసుకపోతా... అది బతికినన్నాళ్లూ నాతో అంటూ వుండేది... ఓరే పుల్లయ్యా ఒక్కసారి నీ రిచ్చా ఎక్కాలని వుందిరా" అని. అందుకే దాని కోరిక యిట్టా తీరుత్తా" అన్నాడు రిక్షా పుల్లయ్య.

ముసల్దాని శవం రిక్షాలో కదిలింది. రిక్షాతో పాటు బిక్షగాళ్లంతా కదిలారు వల్లకాటి వైపు.

రెండ్రోజులు తర్వాత - టీ బంక్ రంగడు వచ్చాడు. వస్తూనే కన్నీళ్ల పర్యంతం అవుతూ "ఓరే! కోటిగా! ముసల్ది చనిపోయిందంటగా... నేను అర్జంటు పనిమీద వూరెల్లాన్రా. వూళ్లో లేను. ఎట్టా పోయింది?" అన్నాడు.

కోటిగాడు వివరంగా చెప్పాడు.

ముసల్దానితో గతపదేళ్లుగా తనకున్న అనుబంధాన్ని నెమరేసుకోసాగాడు రంగడు బాధపడుతూ.

ఎంత బాగా నటిస్తన్నాడు? యింకా యీడు లెక్కసెప్పే పనేముందీ? అది సచ్చిందిగా... మొత్తం డబ్బు బొక్కెయ్యచ్చని వీడి ఆనందం... అనుకొన్నాడు కోటిగాడు.

'అరే... కోటిగా... ఆ ముసల్దానికి ఎప్పుడూ నీ గురించేరా బెంగ... ఆ కుంటోడు పపంచ జ్ఞానం తెలీనోడు. నేను పోతే ఎట్టా బతుకుతాడో ఏమో?... పదేళ్లుగా నా పంచన పడున్నాడు. పిచ్చిసన్నాసి' అని తెగ బాధపడిపోయేదిరా అన్నాడు.

కోటిగాడు వాడి మాటలు మౌనంగా వినసాగాడు. అప్రయత్నంగా వాడి కళ్లవెంట కన్నీటి ధార... మళ్లీ రంగడే అందుకొని "కోటిగా పాపం సచ్చి యాడుందో గానీ ముసల్ది తను అడుక్కొనే డబ్బులోంచి ఎంతో కొంత నా కాడ దాచేదిరా... రేపు తను సనిపోతే నీ బతుకు ఏమైపోద్దో అని దాని బెంగటరా. తను సనిపోయాక యీ డబ్బు నీ కివ్వమని సెప్పేదిరా" అంటూ చేతిలోని బ్యాగ్ అందించాడు.

కోటిగాడికి అది నిజమో, అబద్ధమో తెల్చుకోలేని స్థితి. గొంతు మాటలు రాక మూగవోయింది. అప్రయత్నంగా టీ బంక్ రంగడి కాళ్లపై వాలిపోయాడు.

వాళ్ల గురించి తనెంత తక్కువ చేసి మాట్లాడాడో తలుచుకొంటేనే మనసు బాధతో మెలితిరిగిపోతోంది. ఏమీ కాని తన కోసం, తన భవిష్యత్ కోసం ముసల్ది ఆరాటపడితే, తనో... ఆమె బ్రతుకుదీపాన్ని తన చేతుల్తో తనే ఆర్పేసాడు.

ఆ భావన యిప్పటికీ అతణ్ని వెంటాడుతూనే వుంది... ఎప్పటికీ వుంటుంది కూడా. ●